

# సంగాత్ సంజోయవే!

వాల్మగారు నాగేశ్వరరావు

నారాయణగూడా గాంధీ బొమ్మ దగ్గర పేటే బస్సు దిగాను.

సాయంత్రం అందంగా వాలిపోతోంది. వచ్చే పోయే కార్లతో, సైకిళ్లతో, మనుష్యులతో—ఆ సెంటరు హడావుడిగా ఉంది. ఒక్క నిముషంసేపు పేవ్‌మెంటుమీద నిలబడ్డాను. నాకే తెలియదు ఎందుకు నిలబడ్డానో. క్రిక్కిరిసిన జనంగల బస్సులో రావటాన—ఎంతో రిలీఫ్ వొచ్చినట్టుంది. సాయంకాలపు చల్లనిగాలులు మృదువుగా పలుకరిస్తున్నాయి.

ప్రక్కన ఫ్యాన్సీ షాపులో వ్రేలాడగట్టిన బొమ్మలపై నా దృష్టి హఠాత్తుగా పడింది. అప్రయత్నంగా ఆ షాపులోకి నడిచాను. అందులో మనుష్యులు ఆట్టే లేరు. ఎర్రగౌను తొడిగిన వో రబ్బరు బొమ్మను తీసికొని, 'ఇది ఎంతండీ!' అన్నాను కొనే ఉద్దేశ్యంతో. 'మూడు రూపాయలు' అన్నాడు ఆ షాపు యజమాని.

నా మనస్సు చివుక్కుమన్నది. మూడు రూపాయలే! కొందామా? వద్దా? ఆరెండు

ప్రశ్నలతో అడకత్తెరలో పోకలాగ నా మనస్సు యిరుక్కుంది. ధర ఎక్కువ. కాని బొమ్మ చూడటానికి ఎంతో ముచ్చటగా వుంది. ఆ బొమ్మను చూస్తే పసిపిల్లలు మురిసిపోతారు. కేరింతలు కొడుతూ ఆడు కుంటారు. తెలియని ఆనందాన్ని పొందు తారు. అంతకంటె ఏం కావాలి? ఆ బొమ్మను ఉయ్యాల్లో వ్రేలాడగడితే—బుజ్జిగాడు ఎంత సంతోషపడతాడు? బోసినోటితో, బుగ్గలు సొట్టలు పడేట్టు నవ్వుతూ—కాళ్ళూ, చేతులూ టప టప కొట్టుకుంటాడు. వాడి సంతోషంకంటె నాకు కావాల్సిందేముంది? పిల్లలు పసి తనం నుండీ ఆనందంగా, ఉత్సాహంగా వుంటే—పెద్దవాళ్ళు అయ్యాక కూడా అల్లానే ఉంటారు జీవితంలో కష్టాల్ని సులభంగా భరించే తత్వాన్ని అలవర్చు కుంటారు.

నాకు గల ఆర్థిక స్తోమతనూ, పరిస్థితులనూ ఓ క్షణంసేపు మర్చిపోయి—బుజ్జిగాడి ఆనందంకోసం ఆ బొమ్మను కొనేం దుకు గాఢంగా నిశ్చయించుకున్నాను బేర మాడ్డం కొనేవాళ్ళ ధర్మం గనుక—రెండున్నర కివ్వమన్నాను. ససేమిరా పైసా తక్కువ లేదన్నాడు. వినియోగ వ్యవస్థలో కొనేవాడు రాజులాంటి వాడని అర్థశాస్త్రం బోధిస్తుందిగనీ, అన్ని సమయాల్లో ఆ సూత్రానికి పాటింపులేదు. మన వాంఛా స్వభావాన్ని పసిగట్టిన వ్యాపారస్థుడు ఎప్పుడూ కొండ దిగి రాడు మూడు రూపా యల ముడుపు చెల్లించి, ఆబొమ్మ పట్టు కొని, గబగబా నడిచి ఇంటికి వచ్చాను. నా మనస్సులో బుజ్జిగాడిరూపం మబ్బులేని ఆకాశంలో చందమామవలె ప్రకాశిస్తూ న్నది.

డ్రాయింగ్ రూమ్‌లోకి అడుగు పెట్ట గానే ఎదురుగా ప్రేంకుర్చీలో కూర్చుని ఆయన కనిపించారు. దినపత్రికలో పూర్తిగా మొహం దాచుకున్నారు.

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ఆ నిశ్శబ్దతలో ఏదో విషాదం ఇమిడి ఉన్నట్టుగా కూడా ఉంది.

సూర్యాస్తమయపు చిహ్నలు గదిలో ప్రతిఫలిస్తున్నాయి. బొమ్మనూ, హ్యాండు బ్యాగ్‌నూ టేబుల్‌మీద పెడుతూ—'బుజ్జిగాడు నిద్రపోతున్నాడా?' అన్నాను.

'ఊఁ!' అంటూ మూలిగారు శ్రీవారు. కాని పత్రికను తొలగించి నాకేసి ఓరగా నైనా చూడలేదు. నేనెంత సాహసపడి, వర్తమానపు ఆర్థిక ఇబ్బందుల్ని కూడా ఖాతరు చేయకుండా ఆ బొమ్మను కొనుక్కొని వస్తే—ఆ మాత్రం గుర్తించలేదాయెన. నా మనస్సుకు ముల్లు గ్రుచ్చుకున్నట్లయింది.

నిమ్మకు నీరెత్తిన నిర్లిప్తత ఆయన గారి మొహంలో ద్యోతకమవుతూంది. దానికి హేతువు కనిపించలేదు నాకు.

'ఇవాళ ఆఫీసు నుంచి అప్పుడే వచ్చే శారేం!' అన్నాను ఆశ్చర్యంగా.

ఆయనగారు మాట్లాడలేదు. ఆ మౌనం లోని గంభీరత నాకు ఓ రకమైన భయాన్ని కలిగిస్తోంది. మా వివాహమైన గత మూడు సంవత్సరాల్లో వేణుగోపాల్ ఇంత పట్టీ పట్టని మౌనంతో ఎప్పుడూ లేడు. ఎప్పుడూ చిరునవ్వే మొహం చేసి కొని తాజాయైన ఉత్సాహంతో ఉండే వాడు. కండలు కమిలిపోయే కష్టాల్లో కూడా చిరునవ్వును చిందించడం ఆయన మనస్తత్వంలో ప్రత్యేక లక్షణం. అట్లాంటిది...

నేను ఆయనగారి ముందుకు వంగి పత్రిక లాక్కున్నాను మా వారి మొహం అకస్మాత్తుగా పండిన దొండపండైంది. కళ్ళు చింతనిప్పులైనాయి. ఆ కోపానికీ, ఆవేశానికీ కారణమేమిటో నాకు అంతు పట్టలేదు. కాని ఆయన పెదవి కదిలించ లేదు. గోడమీదకు మొహం మళ్ళించాడు

'ఏమిటి విశేషం? ఏం జరిగింది? గోపాల్!' అన్నాను ఆదుర్దాగా.

'సుందరి హాస్పటల్లో ఉన్నది......'

'ఉన్నది ఆ విషయం నాకు తెలుసు. అయితే!'

'మీ అమ్మ, నాన్నా సాయంత్రం మూడు గంటలకు హాస్పటల్‌కు వెళ్ళారు. డాక్టరుగారు కబురు చేశాడట. నేను హాస్పి టల్‌కు మా ఆఫీసునుంచి ఫోనుచేసి కను క్కున్నాను. సుందరి పరిస్థితి...ఎట్లా వుందో, ఏమిటో! నీకు చీమకుట్టి నట్టుగా కూడా లేదు!' ఆ చివరి వ్యాఖ్యాన్ని కఠినంగా అన్నాడు వేణుగోపాల్ తన కసి వంతా వెళ్ళగ్రక్కుతూన్నట్టు.

— నేను నిర్విణ్ణురాలినైనాను.

'మీరు ఆఫీసునుంచి పెందలకడే యింటికివచ్చి...సుందరి ఆరోగ్యం కోసం క్షోభపడుతూ కూర్చున్నారన్నమాట!'

'నీ ఉద్దేశ్యం!' గర్జిస్తూ అన్నాడు వేణుగోపాల్.

ఆయనలో కోపోద్రిక్తతకు అప్రతిభు రాలైనాను.

'ఏమీ లేదు. నేనూ హాస్పటల్‌కు వెళ్ళ రావాలనుకున్నాను కాని వీలుపడింది కాదు. ఇవాళ ఆఫీసులో పని తలమునకగా ఉంది. అందుచేత వెళ్ళలేదు ఈ మాత్రానికే నామీద మీరు కోపాన్ని పెంచుకోవాల్సిన అగత్యం లేదు.'

ఆయన మాట్లాడకుండా తలవంచు కున్నాడు.

'ఆమెకొచ్చిన జబ్బు అంత సీరియస్ అయిందేమి కాదు. ఆ హాస్పటల్ మంచిది. డాక్టర్లు రోగులపట్ల ప్రత్యేకమైనశ్రద్ధ వహించి 'ట్రీట్' చేస్తారు. మనం ఖంగారు పడవల్సిన పనేమి లేదు. అయినా ఈ రోజుల్లో మూత్రపిండపు వ్యాధులు సర్వసామాన్యమే.'

అంతలో బుజ్జిగాడు ప్రక్కగదిలో కెవ్వున కేక వేయగా, పరుగెత్తుకుంటూ వెళ్ళాను ఉయ్యాల్లోంచి వొళ్ళోకి తీసు కున్నాను. ఓ నిముషంసేపు ఆడించేసరికి వాడు ఏడ్పు మాని, మిలమిల మెరిసే కళ్ళతో నాకేసి నవ్వుతూ చూశాడు.

'బుజ్జీ! నీ కోసం మూడురూపాయలు బెట్టి రబ్బరుబొమ్మ తెచ్చానురా! ఎం చక్కగా ఆడుకోవచ్చు చూపిస్తానురా' అంటూ వొళ్ళో పెట్టుకొని డ్రాయింగ్ రూమ్‌లో కొచ్చాను.

వేణుగోపాల్ కుడిచేతో కణత నొక్కు కుంటూ కూర్చున్నాడు ఆయన పడుతూన్న ఆవేదన నాకు అర్థంగాలేదు. మా చెల్లెలు సుందరి హాస్పటల్లో చేరితే బావగారైన వేణుగోపాల్ అంత బాధ ఎందుకు పడాలి? బుజ్జిగాడికేసి కన్నెత్తి చూడలేదాయన. మనుష్యులు ఇంత త్వరగా ఎట్లా మారు తారో!

టేబుల్‌మీద బొమ్మ తీసి బుజ్జిగాడికి చూపెట్టాను. వాడికళ్ళఎదుట ఆబొమ్మను అటూ ఇటూ త్రిప్పుతూంటే — వాడు సంతోషంతో నవ్వుతూ దూదిపింజల్లాంటి కాళ్ళూ, చేతులూ ఆడించసాగాడు.

'ఆ సమయంలోనే ఇంటిముందు రిక్షా ఆగిన చప్పుడైంది. ఆయనగారిలో ఆత్రుత మొహంపై ఎగదట్టింది.

అమ్మా, నాన్నా భారీగా అడుగులు వేసుకుంటూ ఇంట్లోకి వచ్చారు. వాళ్ల మొహాల్లో ఏకోశానా కత్తివాటుకు నెత్తురు చుక్కలేవు, ఇరువురి మొహాలూ బాడిద వలె పాలిపోయి ఉన్నాయి. కళ్లు అలజడిగా ఉన్నాయి.

'డాక్టరు ఏమన్నాడు ?' అన్నాను వేగంగా.

మా అమ్మ కుర్చీలో కుప్పగా కూలబడింది. నాన్న నిశ్చేష్టుడై నిలబడ్డాడు. సర్వం కోల్పోయిన నిరాశా నిస్పృహలు ఆయన ముఖంలో నల్లని మేఘాలవలె పారుతాడుతున్నాయి. అంతలోనే శతవృద్ధుగా మారిపోయాడు నాన్న.

నాకు వొణుకు పుట్టింది. గుండెలో భయం గుప్పిట తెరుచుకుంది. సుందరి కెట్లా ఉంది ?

మా వారు మా నాన్నకేసి చూస్తూ మూర్ఛపోయినంత పని జేశాడు.

'సుందరి ఇక ఎక్కువకాలం బ్రతకదు. మహా బ్రతికితే ఒకటే, రెండేళ్లు...' అన్నాడు నాన్న.

'ఆఁ!...' అంటూ నేను గావుకేక పెట్టాను.

'ఓరి భగవంతుడా!...' అంటూ రోజి

# సంగాత్ సంజాయతే!

గాడు వేణుగోపాల్.

ఆయన మొహంలో ముద్రితమైన దట్టమైన నిస్పృహనూ, బాధనూ నేను వర్ణించలేను. మా ఇంట్లో అందరికంటె మా చెల్లెలు సుందరి అనారోగ్య పరిస్థితిని గురించి మావారే అధికంగా ఆందోళన పడుతున్నాడు.

అలజడీ, ఆవేదనతో కూడుకున్న మనస్సుతో నేను మా అమ్మ ప్రక్క కూలబడ్డాను. ఆవిడ చేతుల్ని గట్టిగా పట్టుకుని బావురుమన్నాను.

'ఆ జబ్బు అంత తీవ్రమైందని కలలో కూడా అనుకోలేదు...చెప్పమ్మా! అసలు డాక్టరేమన్నాడు ?' అన్నాను ఆవేదనాత్మకమైన ఆవేశంతో.

దుఃఖం గట్లుపొంగిన ప్రవాహంలా పడదోసికొనిరాగా, మాఅమ్మ ఏం మాట్లాడలేక పోయింది.

'మూత్రపిండం పూర్తిగా చెడిపోయిందట. ఒకసారి అది చెడిపోయాక...' నాన్న చెప్పబోయాడు.

'మందులేమీ లేవా ?' అన్నాను ఆత్రుతగా.

మా నాన్న తల ఆడించాడు.


'కొత్తగా మార్కెట్టులోకి వచ్చిన అన్ని మందులనూ డాక్టర్లు శ్రద్ధగా వాడి చూశారు. కాని ప్రయోజనమేమీ కనిపించ లేదు. ఏవో ఇంజక్షన్లు యిస్తున్నారు. టేబ్లెట్లు వేస్తున్నారు. తాత్కాలికమైన ఉపశాంతే!...'

గుండెలో బల్లెం గురిగా గుచ్చుకున్నట్లయింది నాకు. చెల్లెలు సుందరి చావు బ్రతుకుల్లో ఉన్నదన్నమాట! ... ఎంత దారుణం? ఆమెపట్ల భగవంతుడు యింత నిర్దయగా ఎందుకున్నాడు? ఆమె ఏం పాపం చేసుకుంది? పద్దెనిమిదేళ్ల సంవత్సరాల వయస్సుకే ఈ జబ్బు ఆమెను కబళించాలా? నా కంటె రెండేళ్లు చిన్నది. నాకంటె అందమైంది. ఉషారైంది. తెలివితేటలు గలది. దేన్నిగురించీ భయపడేది కాదు. తన భావాలూ, ఉద్దేశ్యాలూ, ఆలోచనలూ...తన ప్రపంచంలో తానే రాణివలె జీవించేది. భౌతికమైన సుఖదుఃఖాలపట్ల అభిప్రాయం లేనట్టుగానే అతీతంగా వుండేది. అల్లాంటి సుందరికి ఈ ఘోరమైన వ్యాధా? నమ్మలేను. మంచివాళ్లపట్ల భగవంతుడు ఇంత కాఠిన్యంగా ప్రవర్తిస్తాడా? అమ్మా, నాన్నా ఆమెను గురించి, ప్రపంచం పట్ల ఆమెకు గల నిర్లక్ష్యాన్ని గురించి, వ్యక్తిత్వపు స్వేచ్ఛపట్ల ఆమెకు గల ఉద్దేశ్యాలను గురించీ ఎప్పుడూ కలవరపడుతూ వుండేవాళ్లు. ఆమెకు పెళ్లిజేయడం గొప్ప సమస్యగా భావించేవాళ్లు. ఆమెకు వచ్చే పెళ్లికొడుకు ఈ లోకంలో వున్నాడా అనుకొనేవాళ్లు. ఇంతలో ఇట్లా ముంచుకొస్తుందని ఎవ్వరూ ఊహించలేదు. ఆమె జీవితాన్ని ఏం రుచి చూసింది? బంగారంలాంటి భవిష్యత్తు...మధురమైన అనుభవాలు ... జ్ఞాపకం పెట్టుకో దగ్గ అనుభూతులు...జీవితపు తొలి అధ్యాయపు చివరిదశలోనే ఆమె బ్రతుక్కు శాశ్వతంగా 'ఫుల్‌స్టాప్' పడబోతున్నదన్న మాట...ఆ భావాన్ని నేను భరించలేకపోయాను.

మా అమ్మ వొడిలో తలదూర్చి, 'అమ్మా! ఇట్లా జరగడానికి వీల్లేదు. సుందరి చావకూడదు. సుందర్ని బ్రతికించుకోవాలి. ఏమైనాసరే! ఆమె జీవితం అప్పుడే చివరెళ్లకూడదు...ఆమె కెంతో భవిష్యత్తుంది' అంటూ ఏడ్చాను నేను.

* * *

మా బుజ్జిగాడు పుట్టి ఆరుమాసా



శ్చింది. నాకూ వేణుగోపాల్‌కు వివాహమై మూడు సంవత్సరాలు. మా అన్యోన్య ప్రేమానురాగాల పంటే మా బుజ్జిగాడు. వాడి రూపంలో కూడా మా ఇరువురి పోలికలూ స్పష్టంగా కనబడతాయి. కళ్లూ, ముక్కూ, మూతీ నాది. నుదురూ, చెవులూ, తలకట్టూ ఆయనవి. మా ఇరువురి అందచందాలనూ దిద్దుకొని పుట్టాడు బుజ్జిగాడు. నిజంగా మాతృత్వం స్త్రీ జన్మను సార్థకత పరుస్తుంది. ప్రసూతి కాలంలో కష్టమూ, ప్రమాదమూ, ఆవేదనా వున్నప్పటికీ—ఆ దశ స్త్రీజీవితంలో మరువరానట్టిది. మగపిల్లవాడుగానీ, ఆడపిల్లగానీ — ఎవరైనా సరే, భార్యాభర్తల మధ్య అనురాగపు పెంపుకూ, కుటుంబ వృద్ధికీ, మమతానుబంధాలకూ ప్రకృతి సిద్ధమైన గొలుసులా ఉపయోగపడటం జరుగుతుంది. కాని పాపం...సుందరికి ఆ అదృష్టయోగం లేదు గెల వేయని అరటిచెట్టు ఆమె జీవితం!

నాకూ వేణుగోపాల్‌కూ విచిత్రంగా పరిచయ మేర్పడింది. నేను బి. ఏ. చదివి ఓ గవర్నమెంటు ఆఫీసులో పనిచేస్తున్నాను. అతను ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా తీసుకుని ఓ కార్ల కంపెనీలో ఛీఫ్ మెకానిక్‌గా వుంటున్నాడు మేమిద్దరమూ రోజూ నారాయణగూడా గాంధి బొమ్మదగ్గర బస్సుస్టాప్‌వద్ద కలుసుకుంటూ వుండేవాళ్లము. నేను బర్కత్‌పురాలో వుండేదాన్ని. అతను చిక్కడపల్లిలో నివాసం. నేను సెక్రటరియేట్‌కు వెళ్లేదాన్ని. అతను లిబర్టీసెంటర్లో బస్సు దిగేవాడు.

ఓ నెలరోజులపాటు ఇద్దరమూ కేవలం చూపులతోనే పరిచయం చేసికొని, ప్రశ్నాదికాలు చేసికొని, యోగక్షేమాలు కనుక్కునేవాళ్లం. ఏ రోజు ఎవ్వరు బస్సు స్టాప్‌కు రాకపోయినా గిలగిల్లాడి పోయేవాళ్లం. అతను రాకపోతే ఏమైనా హఠాత్తుగా జబ్బు చేసిందేమోనని ఆందోళన పడేదాన్ని నేను రాకపోయినా అతనూ అట్లాగే ఆందోళన పడేవాడే.

ఓరోజు ఇద్దరమూ బస్సుస్టాప్‌కు ఆలస్యంగా వచ్చాము. బస్సు అందలేదు. మళ్లీ ఎప్పుడోగాని బస్సురాదు. ఎట్లా వెడదాం అని ఆలోచిస్తూండగా అతనే ముందుగా పలకరించాడు.


'ఇవాళ మీరూ ఆలస్యంగా వచ్చారన్న మాట!'

'అవును.' అంటూ నా ఆలస్యానికి కారణం చెప్పాను. అతనూ [illegible] ఆలస్యానికి కారణం చెప్పాడు.

'మీరు ఎందాకా వెళ్తారు?' అన్నాడు వేణుగోపాల్.


# మైకో ఫిల్టర్ ఇన్సర్టులను కొనండి...

## మీ ఫ్యూయెల్ ఇంజక్షన్ ఎక్విప్‌మెంటును సంరక్షించుకోండి




MICO LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్, బెంగుళూరు

అనుమతి పొందిన ప్రతినిధులు

■ దుర్గా డీసెల్ హౌస్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2 ■ ఎస్. ఎన్ డీసెల్ సేల్స్ & సర్వీస్, పటేల్‌నగర్, గుంటూరు ■ నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్స్, కాళేశ్వరరావు రోడ్డు, బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ ■ ప్రీమియర్ ఏజెన్సీస్, 'మధురభవన్'. 141, రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాదు ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, రామదాసు బిల్డింగ్స్, డో. నెం. 42, సుభాష్ రోడ్డు, కాకినాడ-1 ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, బందరు రోడ్డు, విజయవాడ-2. ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, రామదాసు బిల్డింగ్స్, లోదార రోడ్డు, విశాఖపట్టణం-4

ASP MICO-184 TEL

చెప్పాను.

'రిక్షా మాట్లాడమంటారా?'

'నేను మాట్లాడుకుంటాను లెండి'. అన్నాను.

అంతలో అక్కడో హెరాల్డు కారు వచ్చి ఆగింది. వేణుగోపాల్ మిత్రునిది ఆ కారు. అతన్ని వచ్చి కారు ఎక్కమన్నాడు—లిఫ్టు ఇస్తానంటూ. వేణుగోపాల్ ఓ కండిషన్ పెట్టాడు: నన్ను కూడా సెక్రెటేరియేట్ దాకా తీసికెళ్ళాల్సి వుంటుందని. వేణుగోపాల్ మిత్రుడు ఒప్పుకున్నాడు.

—ఆ పరిచయమే మా ఇద్దరి మధ్యా క్రమేపీ పెరిగి పెద్దదై, పబ్లిక్‌గార్డెన్‌లో ఓ ఆదివారపు సాయంత్రం పూట ముఖాముఖీ పరస్పర ప్రేమాభిమానాల్ని వెల్లడించుకొనేవరకూ వచ్చింది. వివాహానికి ఇద్దరమూ ఒకళ్ళకొకళ్ళం అంగీకారాలను దృఢంగా తెలియబర్చుకున్నాం. అతనికి తల్లిదండ్రులు లేరు. ఏకాకి బ్రతుకు మా అమ్మ నాన్నను ఒప్పించగలననే ధైర్యం నాకున్నది. అందుచేతనే మాట యిచ్చాను. మా అమ్మా నాన్నా నాకు వివాహం విషయంలో పూర్తి స్వేచ్ఛ నిచ్చారు, అందుచే నాకు పెళ్ళి చేసేందుకు వాళ్ళు ఏమీ తొందర పడలేదు; ఆదుర్దా పడలేదు వేణుగోపాల్‌ను గురించి వాళ్ళకు చెప్పగానే 'నీ ఇష్టం కాదేముంది? నీకు హృదయపూర్వంగా నచ్చితే పెళ్ళి చేసికో. ఆ శుభకార్యాన్ని మా చేతులమీదుగా జరిపిస్తాం' అన్నారు.

# సంగాత్ సంజాయతే!

తర్వాత నెలరోజులకే మా వివాహం జరిగింది. వైభవోపేతంగా జరగలేదుగానీ, అతి సామాన్యంగా నలుగురు పెద్ద మనుష్యుల సమక్షాన, శాస్త్రీయమైన పద్ధతిలో జరిగింది. శుభకార్యాలకు లేనిపోని ఆడంబరాల కోసం డబ్బును వృథాగా కర్చుచేయడం మా నాన్నకు గిట్టదు: పెళ్ళి వివాహ మహోత్సవ క్రతువుకు పదివేలు ఖర్చు చేసే కంటే—ఆడబ్బును మంచి కార్యాలెన్నిటికో వినియోగించవచ్చు. నాకూ అదే అభిప్రాయముంది. అందుచేత మా వివాహం సాధ్యమైనంత సాధారణంగా జరిగిపోవాలన్నాను.

పెళ్ళి జరిగిన ఆరుమాసాలకు నేనూ, వేణుగోపాల్ కలిసి నారాయణగూడాలో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని కాపురంబెట్టాము. మా నాన్న తమ ఇంట్లోనే వుండమన్నాడు గనీ నాకు సమంజసంగా తోచలేదు. వేణుగోపాల్ కూడా, 'మీ ఇంట్లో వుండటం దేనికి? ఇద్దరమూ అంతో ఇంతో ఉద్యోగాలు చేసి సంపాదిస్తున్నాం, మనకాళ్ళమీద మనం బ్రతకగలం. వేరే ఉండడమే మంచిది.' అన్నాడు నాతో.

కొన్నాళ్ళపాటు మా దాంపత్యం మూడు పువ్వులూ ఆరుకాయలుగా కొనసాగింది. మా ఇరువురిమధ్య పొరపొచ్చాలేమీ ఉండేవి కావు. ఎవరి వ్యక్తిత్వాన్ని వాళ్ళు కాపాడుకుంటూ సుఖంగా సంసారంచేస్తున్నాం. ఇరువురమూ ఒకేవేళకు ఆఫీసులకు వెళ్ళేవాళ్ళం. నేను ముందుగా ఇంటికి వచ్చేదాన్ని. వేణుగోపాల్ వచ్చేసరికి రోజూ రాత్రి ఎనిమిది గంటలవుతూండేది. ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం కావటాన ఆలస్యమవుతూండేది. ఆయన ఇంటికి వచ్చేసరికి వంట రెడి చేసేదాన్ని. ఇక్కట వాకిట్లో నిలబడి ఆయన కోసం నిరీక్షిస్తూండే దాన్ని. ఎవరైనా స్నేహితురాండ్రు వస్తే మాట్లాడుతూ వుండే దాన్ని.

ఓ రోజు సాయంత్రం ఆఫీసునుంచి వచ్చాక, డ్రస్సు మార్చుకుని పెరట్లో కూరగాయ పాదులకు నీళ్ళు పోస్తున్నాను. అప్పుడు వేణుగోపాల్ ఆఫీసునుంచి ఓ కుర్రవాడు ఆదరా బాదరా పరుగెత్తుకుంటూ వచ్చాడు.

'ఏమిటి ?' అన్నాను ఊపిరి బిగబట్టిన ఆదుర్దాతో.

'అయ్యగారికి కారు యాక్సిడెంటు అయింది. హాస్పటల్లో ఉన్నారు ...' అన్నాడా కుర్రవాడు.

నా ప్రాణాలు సగం గాలిలో కల్సిపోయాయి. కొన్ని క్షణాపాటు నిశ్చేష్టురాలినై శిలా ప్రతిమలా నిలుచుండిపోయాను.

'ఎట్లా ఉన్నారు ?'

'నేను చూడలేదు హాస్పటల్లో కట్లు కడతున్నారట. గాయాలు బాగానే తగిలాయను కుంటున్నారు.'

ఇంటికి తాళంబెట్టి వెంటనే టాక్సీలో హాస్పటల్‌కు వెళ్ళాను.

అప్పటికే కట్లు కట్టారు. తెల్లని గుడ్డతో మొహంపైన చర్మ మెక్కడా కానరావడం లేదు. భయంతో ..గి పోయాను. అసలు వేణుగోపాల్‌ను గుర్తు పట్టలేక పోయాను ఆయన బెడ్‌ప్రక్కనే కూర్చుని విపరీతంగా ఏడ్వసాగాను. డాక్టరూ, నర్సులూ నన్ను ఓదార్చసాగారు.

'అంత ప్రమాదమైన గాయాలేమీ తగల్లేదు బోన్స్ ఎక్కడా ఫ్రాక్చర్ కాలేదు. వారం పదిరోజుల్లో నయమైపోతాయి.'

అప్పుడు నా ప్రాణం కొస్త కుదుటబడింది.

ఈ విషయం కబురు చేయగా అమ్మా, నాన్నా, సుందరీ వెంటనే వచ్చారు. ఆ



రాత్రంతా అమ్మా, నేనూ అక్కడే ఉన్నాము.

పదిరోజుల తర్వాత వేణుగోపాల్‌ను హాస్పటల్‌నుంచి డిశ్చార్జి చేశారు ఏ అవయవమూ ప్రత్యేకంగా దెబ్బ తినలేదు గనీ, ఓ నెలరోజుల పాటు రెస్టు తీసుకోవాలన్నారు. కంపెనీ వాళ్ళుకూడా ఒప్పుకున్నారు

అప్పుడు నాన్న అన్నాడు: 'అమ్మాయి ఆఫీసుకు వెళుతూందిగదా, ఒక్కడికి ఇంట్లో ఏం తోస్తుంది ? మా ఇంటి కొచ్చేయండి'

వేణుగోపాల్ ఒప్పుకున్నాడు.

మేం మళ్ళీ మా నాన్నగారింట్లో చేరాం

అప్పుడు నాకు నాలుగు నెలల గర్భిణి.

వేణుగోపాల్ తను తండ్రి కాబోతున్నందుకు ఎంతో మురిసిపోయాడు; పొంగిపోయాడు, నన్ను వాస్తవంగా పువ్వుల్లో పెట్టి పూజించసాగాడు. ఇంట్లోవాళ్లందరికీకూడా నాపై ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులు ఏర్పడ్డాయి—నన్ను పూచికపుల్ల ముట్టుకోనిచ్చే వాళ్ళుకాదు. ఏపని చేయబోయినా, 'కళ్యాణి! ఇప్పుడు నీవు పట్టుమనిషివి కావు ఆరోగ్యాన్ని గురించి ఎంతో శ్రద్ధ తీసికోవాలి' అంటూ అడ్డుపడే వాళ్ళు.

ఏడోమాసం ప్రవేశించగానే మెటర్నిటీ లీవ్ పెట్టాను

వేణుగోపాల్ మళ్ళీ ఆఫీసుకు వెళుతున్నాడు.

తొమ్మిదోమాసం ప్రవేశించిన వారం రోజులకు హాస్పటల్లో మెటర్నిటీ వార్డులో చేరాను భగవంతుని దయవల్ల చేరిన వారంరోజులకే సుఖప్రసవం జరిగింది. బుజ్జిగాడు పుట్టాడు.

ఓ నెలరోజులు విశ్రాంతి తీసుకున్నాక మళ్ళీ ఆఫీసుకు వెళ్ళడం ప్రారంభించాను. బుజ్జిగాడి మంచి చెడ్డలు చూడటానికి అమ్మా, నాన్నా, సుందరీ ఉన్నారు. నాకు వాణ్ణిగురించి దిగుల్లేకుండా పోయింది.

* * *

నెలరోజుల్నుంచీ సుందరి నలతగానే వుంటూన్నది. ఓ రోజు ఉదయం తొమ్మిది గంటలకు మంచంలో ముసుగుదీసికొని పడుకునివుంటే — 'ఒంట్లో ఏం బావుండలేదా ?' అన్నాను ఆమె మంచందగ్గరకు వెళ్ళి.

సుందరి మొహాన్ని ఇబ్బందిగా పెట్టి, 'బావుండలేదు' అన్నది.

'ఏం ?'

'ఏమో ! జలుబు చేసినట్లుగా వుంది. తలనొప్పి. కడుపులో అదో రకంగా వుంది. ఏ మాత్రం జ్వరంగా కూడా వుంది.' అన్నది సుందరి ఫలానా జబ్బు అని చెప్పకుండా.

'ప్రొద్దున బాత్‌రూమ్‌లో వాంతి చేసుకున్నట్టున్నావు.'

'అవును.'

'డాక్టరు దగ్గరకు వెళ్ళిరాలేక


తల్లి ప్రేమవలె చల్లనిదీ-
అంత శక్తి కలదీ
అనోలియమ్
కోల్డ్ రబ్

FDSAM1239TEA




జలుబులను
దగ్గులను
నివారించే మరొక
అమోఘమైన శక్తి

అనోలియమ్ పెద్దవారికి కావలసినంత ఘాటుకలదీ.
చిన్న పిల్లలకి తగినంత మృదువైనదీ.
జలుబు, దగ్గు, రొంపభారం తగ్గాలంటే ముక్కూ,
గొంతుక, రొమ్ము వీటిమీదా, వీటి చుట్టూకొంచెం
అనోలియమ్ మర్దనా చెయ్యండి. అనోలియమ్‌లోని
6 ఔషధాలు చప్పున, చల్లగా గుణం ఇస్తాయి.
అనోలియమ్ శక్తి ప్రగాఢమైనది.
వెల సరసమైనది.

ఇది
అమృతాంజన్ లిమిటెడ్ వారి
తయారింపే అని గుర్తుంచుకోండి.

ఉచితము ! ఉచితము !

## తెల్ల మచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పను త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

Western India Co., (V.N.)
P.O. Katri Sarai (Gaya)


వాయిదా చెల్లింపు పద్ధతిన వెంటనే రూ. 10 కట్టి ట్రాన్‌సిస్టరు పొందండి !



World Famous Powerfull

"న్యూవల్ 70" పరికొత్త జపాన్ మోడల్ ఆకర్షణీయమైనది, పొచి గంటి. డయల్ లైట్‌గల ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్‌సిస్టర్. ప్రతి గ్రామానికి పట్టణానికి పంపగలం ఆర్డరవండి.

WRITE YOUR LETTER TODAY
MUSIC & SOUND (N)
P BOX 1576, DELHI-6




# సంగాత్ సంజాయుతే!

పోయావు. లేవా కబురు చేస్తే ఇంటికే వస్తాడు.'

డాక్టరుమాట చెప్పగానే త్రుళ్ళిపడి మంచంమీద లేచి కూర్చున్నది సుందరి. ఎందుకో అంతలోనే హాణికి పోయింది. 'వొద్దు. డాక్టరొద్దు. లేనిపోని జబ్బుల్ని అంటగట్టి ఇంజక్షన్లు చేస్తాడు'

ఆ భయమూ, హాణాకూ నాకు అర్థం కాలేదు

ఆరోజు నుంచీ సుందరి కాలేజీకి వెళ్లడం మాని వేసింది. ఉమెన్సు కాలేజీలో ఆమె బి. ఏ. చదువుతున్నది.

కాని సుందరి ఆరోగ్యం రానురాను క్షీణిస్తోంది. బరువెంతో తగ్గిపోతున్నది. అప్పుడప్పుడూ వాంతులు చేసుకుంటూన్నది శరీరం తెల్లబడుతోంది. జ్వరం తీయకుండా వుంటూన్నది డాక్టరు మాట వెబితేనే ఆమె ఎందుకు ఖంగారు పడుతున్నదో నాకు అంతు చిక్కడం లేదు.

ఒకరోజు సాయంత్రం నేను ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేసరికి సుందరి లేదు. మా అమ్మ చెప్పింది.

'సుందరిని హాస్పటల్లో చేర్పించాము'

'ఏమన్నాడు డాక్టరు?'

'మూత్రపిండపు వ్యాధి అన్నాడు.

ఆ జబ్బు అంత ప్రమాదమైందని ఇప్పటిదాకా నాకు తెలియనే తెలియదు. కాని సుందరి హాస్పటల్లో వుండనంటూంది. నేనూ మీ నాన్నగారూ కోప్పడి, అక్కడ పెట్టాము. డాక్టరు కూడా బలవంతం చేశాడు. ఇంత పెద్ద జబ్బును సుందరి పెంచుకున్నదని నేను ఎప్పుడూ అనుకోలేదే కల్యాణీ!' అన్నది అమ్మ బరువుగా.

రాత్రి ఎనిమిది గంటలకు మా ఆయన ఆఫీసునుంచి వచ్చాడు. బుజ్జిగాడు ఏడ్పిస్తూంటే ఎత్తుకుని తిప్పుతున్నాను. వెంటనే చెప్పాను సుందరిని హాస్పటల్లో చేర్పించిన సంగతీ, ఆమె జబ్బును డాక్టరుగారు నిర్ధారించడమూ.

వేణుగోపాల్ మొదలు నరికిన చెట్టులా కూలిపోయాడు.

'కిడ్నీ ఇన్‌ఫెక్షనా?'

'అవును.'

'అదెట్లా సంభవం?'

'ఏమో!'

వేణుగోపాల్ వరండాలో చాలాసేపు నిలబడ్డాడు శూన్యంలోకి చూస్తూ. దీర్ఘంగా ఆలోచిస్తూ ఆయనగారు విపరీతంగా కలవర పడడం నేను గమనించాను కాని దానికి కారణం నాకు బోధ పడలేదు.

సుందరి మూడు వారాలపాటు హాస్పటల్లో వున్నది. ఆమెకు అన్ని రకాలైన పరీక్షలూ చేశారు. ట్రీట్‌మెంటు కూడా మార్చి మార్చి చూశారు. కాని ఆమె ఆరోగ్యంలో అనుకున్నంతా ఆశించినంతా అభివృద్ధి లేకపోయింది. ఆ జబ్బు అంత ప్రమాదకరమైందని నాకు అంతకు ముందు తెలియదు. ఆ వయస్సుకే అంత పెద్ద జబ్బు రావాలా? పూర్వ జన్మలోని పాపమే – ఈ జన్మలో శాపంగా పరిణమించి, ఈ స్థితికి తీసికొచ్చి వుంటుంది. పాపం ... సుందరి! ఎంత ఉషారైంది? ఎంత సౌందర్యం గలది కాలేజీలో అందరూ 'కాలేజీ బ్యూటీ' అంటూండే వాళ్ళు. ప్రపంచ సుందరీమణుల పోటీకి వెళ్లవల్సిన యువతి అనుకునే వాళ్ళు. బాదంకాయ ఆకారాన్ని పోలిన ఆ కళ్లల్లో ఇప్పుడు వెలుగు లేదు. గులాబి రేకుల్లాంటి ఆ చెక్కిళ్లలో ఇప్పుడు లావణ్యం లేదు. సూర్యుని అంతిమ కాంతిని బోలిన ఆ శరీర ఛాయలో ఇప్పుడు కాంతి లేదు. కురంగంలా గెంతే ఆ కాళ్లల్లో ఇప్పుడు సత్తువ లేదు. నాతో ఎప్పుడూ గిల్లికజ్జాలు పెట్టుకుంటూ వుండేది. మా ఇరువురి అభిప్రాయాలూ, ఆలోచనలూ ఎప్పుడూ ఒక్క బాటన ప్రయాణించేవి కావు. ఉప్పూ నిప్పులాగా వుండేవి. నేను అవునంటే ఆమె కాదనేది. నేను 'ఒప్పు' అంటే ఆమె 'తప్పు' అనేది...ఎట్లా సుందరిని మర్చిపోయేది? ఆమె లేకుండా జీవితంలో చైతన్య మేముంటుంది. ఆమె జీవితానికి డాక్టరుగారు అంచనా కట్టారు ... మహా అయితే రెండు సంవత్సరాలుట...భగవాన్! నా ప్రార్థనలు ఆలకించి మా సుందరికి ప్రాణభిక్ష పెట్టవూ! ఆమెకు నూరేళ్ల ఆయుర్దాయాన్ని పోయవూ! ఏడుకొండల వాడా! వేంకటారమణా! నా మొరాలకించి మా సుందర్ని బ్రతికించు ఏ మొక్కుబడైనా చెల్లిస్తాను...

ఆ రాత్రి వేణుగోపాల్ నాకంటె ముందుగానే మేను వాల్చాడు. ఉయ్యాల్లో బుజ్జిగాడు ప్రపంచాన్ని మర్చి నిద్రబోతున్నాడు. నేను లైటు ఆర్పేసి, వేణుగోపాల్ ప్రక్కనే చేరాను.

ఆయనగారు ముఖాన్ని గోడప్రక్కకు తిప్పి తీవ్రాతి తీవ్రంగా ఆలోచిస్తున్నాను. నిద్ర బోతున్నాడేమో ననుకున్నాడు మొదట్లో. కాని అటువంటిదేమీ లేదు.

'గోపాల్—' అన్నాను మృదువుగా.

ఆయన ఉలక లేదు, పలక లేదు.

మళ్లీ పిల్చాను. ఈసారి కొంచెం కటువుగా.

ఆయనలో చలనం లేదు. నాకు చిరాకూ, కోపమూ ముంచుకొచ్చాయి. మా వివాహమైనాక ఇంత నిర్లక్ష్యంగా ఆయన ఎప్పుడూ ప్రవర్తించలేదు.

కుడిచెయ్యి ఆయన భుజంమీద వేసి, దగ్గరగా లాక్కునేందుకు బలంగా ప్రయత్నించాను. ఆయనలో కదలిక లేదు. బిర్ర బిగుసుకున్నాడు. ఆయన తత్వం నాకు బోధపడ లేదు.

'మిమ్మల్నే! మాట్లాడరేం? పిల్చేది మనిషి కాదనుకున్నారా?' అన్నాను గట్టిగా.

సన్నగా ఏడ్పు వినవచ్చింది...ఆయన ఏడుస్తున్నాడు.

ఆశ్చర్య చకితురాలినై గబుక్కున లేచి కూర్చున్నాను. 'గోపాల్ !... గోపాల్ !' అన్నాను పిచ్చి ఆవేశంతో.

వేణుగోపాల్ మాట్లాడలేదు. నాకేసి మొహం మళ్లించి చూడలేదు. పైపెచ్చు ఏడ్పుధ్వని కొంచెం పెద్దదైంది.

ఆయన ఎందుకేడుస్తున్నాడో నాకు తెలుసు సుందరికోసం! సుందరి ఆరోగ్యం పాడైనందుకు. సుందరి ఇంకా రెండేళ్ల కంటె బ్రతకదని డాక్టర్లు నిర్ధారణగా చెప్పినందుకు. అయితే వేణుగోపాల్ ఎందుకు అంతగా దుఃఖించాలి? మగవాడై వుండికూడా, ఎంతటి కష్టాన్ని కూడా గడ్డిపోచలాగా తృణీకరించి, ధైర్యంగా బ్రతికే మనస్తత్వం కలిగివవాడై వుండికూడా — ఎందుకట్లా ఏడ్వాలి? ఆయన ఆమెతండ్రి అయితే, అన్నయ్య అయితే లేక భర్త అయితే — ఆయన ఏడ్పును అర్థం చేసికోవచ్చు. కాని లోకంలో మరదలుకు చేసిన జబ్బుకోసం ఏంతమంది బావలు బావురుమంటూ ఏడ్వగలరు? ఏదో పామెతగా—ఏడ్చే మగవాణ్ణి, నవ్వే ఆడదాన్ని నమ్మకూడదన్నట్లు: వేణుగోపాల్ ఏడ్పుకు అంతరార్థ మేదో వుండి వుంటుంది. ఆయనకు సుందరిమీద ప్రేమాభిమానాలున్నాయి. నేను కనిపెట్టాను. సుందరికి కూడా వేణుగోపాల్పైన ప్రేమాభిమానాలు వుండవచ్చు. కాని అవి ఇంత గాఢమైనవా?... నామతి బోయింది. నా మనస్సంతా బురద మట్టి గడ్డకట్టినట్టుగా అయింది. బిగ్గరగా కేకలు వేయాలనుకున్నాను. కాని నోరు పెకలి రాలేదు. వేణుగోపాల్ చెంపల్ని పిచ్చికోపంతో అటూ ఇటూ వాయించాలనుకున్నాను. కాని ఆ పనీ చేయలేకపోయాను. నాకు నేనే పిడికిలి బిగించి కొంచెంసేపు క్రిందూ మీదూ వూగిపోయాను. మరి కొంచెంసేపు జుత్తు పీక్కున్నాను.

వేణుగోపాల్ ఏడ్పు మానాడు. క్రమంగా నిద్రపోయాడు నేనూ అర్ధరాత్రివరకూ కొరగాని ఆలోచనలతో విశ్రబ్ధంగా గడిపి, ఆపైన నిద్రబోయాను,


* * *

మరి రెండు వారాలు గడిచేసరికి, సుందరి పరిస్థితిలో బాగా మెరుగు కనిపించింది. కృత్రిమమైన కిడ్నీ యంత్రం ద్వారా ఆమె ఆరోగ్యంలో అభివృద్ధిని కనబర్చారు డాక్టర్లు. మరో వారం తర్వాత హాస్పటల్నుంచి డిస్చార్జి చేశారు: కాని ఆమె ఆరోగ్యంలో పూర్తి విశ్వాసం చిక్కినట్టుకాదు. వారం వారం హాస్పటల్కు వెళ్లాల్సిందే రక్తాన్ని శుభ్రపర్చుకోవాల్సిందే. మరి కొన్ని వైద్యపరీక్షలకు గురి కావాల్సిందే, ఆహారం విషయంలో కఠినమైన నియమాలను పాటిస్తున్నది సుందరి. మేం భోజనం చేసేప్పుడు ఆమె భోజనం చేయడానికి లేదు. ఎందువల్లనంటే ఏ నియమాలూ లేని మా భోజనంమీద ఆమె మనస్సు మళ్లుతుంది. అప్పుడప్పుడూ అంటూ వుంటుంది సుందరి.

'ఇన్ని నియమనిష్ఠలతో అన్నం తినేకంటే జబ్బును స్వేచ్ఛగా పెంచుకుని, బలిగావడం మేలు. జీవితకాలంలో మనకు నిత్యమూ కనిపించే సుఖం మంచి భోజనమే. అది లేకపోయాక ఇంకా బ్రతకడం దేనికి?'

ఆమె తినగూడని పదార్థాల జాబితా కొండవీడు చాంతాడు లాంటిది. తినదగ్గ పదార్థాల జాబితా గొర్రెతోకకంటె పెద్దది గాదు

ఆమెను సంతోషపెట్టడానికీ బ్రతుకుపై మళ్లీ ఆశను కలిగించడానికీ వేణుగోపాల్ శతవిధాల ప్రయత్నిస్తున్నాడు ఆఫీసుకు వెళ్లేవరకూ ఆమెతో కులాసాగా కబుర్లు చెబుతూనే, పేకాడుతూనే, చదరంగం ఆడుతూనే, క్యారెమ్సు ఆడుతూనే



పేకబోర్డ్స్ ఆడుతూనే వుండేవాడు. ఆఫీసు నుంచి వస్తూ వస్తూ ఆమె కోరిన వస్తువు తెచ్చేవాడు—డబ్బుకు వెనకాడకుండా. రోజూ ఏదో మ్యాగజీన్ సినిమాదో, సెక్సుదో పట్టుకొచ్చేవాడు. ఎర్ర గులాబీపువ్వులాంటి ఆమె కిష్టమని రోజూ తెచ్చేవాడు. అర్ధాంగినైన నాకు ఒక్క పువ్వుకూడా ప్రేమగా యిచ్చేవాడు కాదు నా మనస్సు అసూయా ద్వేషాల ఉష్ణోగ్రతతో గనగన మండే గాడిపొయ్యిలాగయ్యేది. కాని నిబ్బరంగా నిలదొక్కుకునే దాన్ని. పాపం... సుందరి పునర్జన్మ ఎత్తింది. ఆ జన్మ అయినా ఎన్నో యేళ్ళుకాదు. బ్రతికిన కొద్దికాలమైన ఆమె ఆనందంగా వుంటే అదే పదివేలు.

సుందరి పంథొమ్మిదో జన్మదినోత్సవాన్ని ఉన్నంతలో ఆర్భాటంగా జరిపాము. ఆమె స్నేహితురాండ్రందర్నీ పిలిచాము. పెద్ద కేక్ తయారు చేయించాం. వచ్చిన వాళ్ళందరికీ ఒక స్వీటూ, ఒక హాటూ, కూల్‌డ్రింక్స్, పాన్‌లూ ఇచ్చాం. అందరూ సంతోషించారు. ఆరోజు ఉషారుగా గడిచిపోయింది.

సుందరి బర్త్‌డేకి వేణుగోపాల్ ఓ రిస్టువాచీని బహూకరించాడు. దాని ఖరీదు నూట యాభై రూపాయలు నాకు మనస్సులో ఎంత బాధ కలిగింది. మాకుగల ఆర్థికమైన ఇబ్బందులకూ, ఎంతో పొదుపు చేయాల్సిన పరిస్థితులకు — ఆయనట్లా డబ్బును వృధాగా వినియోగ పర్చడం ఏమాత్రం సబబుకాదు. అనవసరంగా హెచ్చులకుపోవడం

# సంగాత్ సంజాయతే!

ఏం లాభం?

'గోపాల్ రిస్టువాచీని మరదలు బర్త్‌డే సందర్భంలో ప్రెజెంటు చేయడం అనుచితం కాదుగానీ, మనం ఆర్థిక స్తోమతను విస్మరించి వ్యవహరించడం మంచిది కాదు.' అన్నాను.

గోపాల్ నిర్లక్ష్యంగా చిరునవ్వు నవ్వాడు.

'ఆమె రిస్టువాచీమీద మోజు పడింది. కొనిచ్చాను. మన ఆర్థికస్తోమతకూ దానికి సంబంధమేమిటి?'

నోరు మూసుకు కూర్చున్నాను.

ఒకరోజు సాయంత్రం ఇంటి ముందు గార్డెన్‌లో కూర్చుని దినపత్రిక చదువుతూ కెవ్వున కేకవేసింది సుందరి. వంట గదిలో వున్న అమ్మా, వరండాలో వున్న నాన్న, హాలులో వున్న నేనూ, అప్పుడే బజార్నుంచి ఇంటికి వస్తూన్న వేణుగోపాల్ అందరమూ సుందరి దగ్గరకు పరుగెత్తుకెళ్ళాం.

'ఏమిటి సుందరీ! ఏం జరిగింది?'

ఆమె చిరునవ్వు నవ్వుతూ మా అందరికేసీ చూసింది.

'గుడ్‌న్యూస్, చూడండి ఈ పేపర్లో 'కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్' జరిగిన ఓ స్త్రీ గర్భవతియై ఓ చక్కని పిల్లవాణ్ణి కన్నదట.

'మూత్రపిండాల మార్పిడి'

'అవును సంభవమే!'

'కొన్నిచోట్ల చేస్తున్నారు. కొత్త కాదు.'

'కాని పెద్ద చిక్కున్నది. ఆ మధ్య ఓ మ్యాగజీన్లో చదివాను. దాత జీవితం కాలం పాతికేళ్ళు హరించుకు పోతుందట. జీవితకాలం పాతిక సంవత్సరాలు తగ్గిపోతుందట. వినభై యేళ్ళు బ్రతికేవాడు యాభై అయిదేళ్ళే బ్రతుకుతాడు.'

'కొన్ని కేసులు ఫలించకుండా పోతుతున్నాయి.'

అట్లా తలా పోకవిధంగా వ్యాఖ్యానించడం జరిగింది.

ఏమైనా సుందరి మొహంలో కొత్త ఉత్సాహం కొట్టవొచ్చినట్టు కనబడుతున్నది.

'శాస్త్ర విజ్ఞానం అపరిమితంగా పెరిగిపోయింది. మానవుడు సాధించలేని కార్యాలు లేవు. చంద్రమండలం చుట్టూ ప్రదక్షిణలు చేసి వస్తున్నాడు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక లెక్కలోనిదా?' అన్నాడు వేణుగోపాల్ ఉషారుగా.

'అట్లాంటి ఆపరేషన్ నాకు జరిగితే ఎంత బావుణ్ను! నేనూ పెళ్ళిచేసికోవచ్చు; పిల్లల్ని కనవచ్చు... జీవితం అందరికి మళ్ళనే...' ఆమె కళ్ళల్లో ఆశాభావం తొణికిస లాడింది.

'అట్లాంటి ఆపరేషన్ ప్రమాదంతో కూడుకున్నది. అదృష్టం వుంటేనేగానీ బయట పడరు' అన్నాడు నాన్న.

'అదృష్టంవుంటే సుందరికి అసలు ఈ జబ్బు వచ్చేదే కాదు' అన్నాను.


'అదెట్లా! దానికీ దీనికీ పొత్తేమిటి? మానవప్రయత్నం చేయాలి ... ఆపైన అదృష్టం!' అన్నాడు వేణుగోపాల్.

'నా బ్రతుకుకాలం నిర్ణయమైయ్యే వుంది. ఆపరేషను విజయవంతం కాక పోయినా నాకు పోయేదేమీ లేదు. రెండేళ్ళల్లో చచ్చే దాన్ని రెండు మాసాల్లో చస్తాను. అంతేగా!' అన్నది సుందరి తెగింపుతో.

'డాక్టరుతో మాట్లాడదాం' అన్నాడు వేణుగోపాల్.

'నా మూత్ర పిండాల్లో ఒకదాన్ని నేను ఇస్తాను' అన్నది మా అమ్మ.

'నీ గుండె జబ్బు మాటేమిటి? నీ కిడ్నీ పనికిరాదు. డాక్టరు ఒప్పుకోడు. నా



మూత్రపిండాన్ని దానం చేస్తాను' అన్నాడు వాన్న

'మీ కిడ్నీకూడా పనికిరాదు, ఆ లెక్క కొస్తే. మీకు బ్లడ్‌ప్రెజరూ, డయాబిటిస్ ఉన్నాయి.'

'నేకు చిన్నదాన్ని. ఆరోగ్యంగా ఉన్నాను. నా కిడ్నీని దానంచేస్తాను. సుందరికి ఇంతకంటే నేను చేయదగ్గ సహాయమేముంది?' అన్నాను నేను నా హృదయం అసూయతో మండిపోతున్నది, వేణుగోపాల్‌కి సుందరి మీద వృద్ధి అవుతూన్న ప్రేమానురాగాలకు నా హృదయం దహించుకు పోతూన్నది. దాన్ని చల్లార్చుకోవాలంటే ఈ రకమైన త్యాగం అవసరం.

'వొద్దు. వొద్దు. నీచేత ఆపని చేయించను బుజ్జిగాడి భవిష్యత్తుకు నీ బ్రతుకుకాలం క్షీణించడానికి వీల్లేదు. వాణ్ణి పెంచి పెద్దవాణ్ణి చేయాల్సిన బాధ్యత నీ మీదున్నది. నా కిడ్నీని డొనేట్ చేస్తాను' అన్నాడు వేణుగోపాల్.

* * *

రెండురోజుల పాటు తర్జన భర్జనలు చేసికొని, డక్టరు చతురసేన్‌తో సంప్రదించాము. ఆయనకూడా ఆశాభావాన్ని వెలిబుచ్చాడు.

'ఆపరేషన్ సక్సెస్ కావడం దైవాధీనం. గట్టిగా చెప్పడానికి లేదు. గ్యారంటీ ఇవ్వలేను కాని మీరన్నట్టు ఆమెకు ఇదొక్కటే ఆశాజ్యోతి! వేణుగోపాల్‌గారి కిడ్నీ సరిపోతుందో లేదో టెస్టు చేయాలి. ఇరువురి టిష్యూలూ ఒకేరకంగా వుండాలి ఆమె శరీరం కొన్ని రకాలైన కిడ్నీలను భరించలేదు. టిష్యూలు ప్రతిఘటిస్తాయి అందుకుగాను శక్తివంతమైన మందులున్నాయనుకోండి.' అన్నాడు డాక్టరు చతురసేన్.

'ఏదైనా యాక్సిడెండుకు గురైన వాళ్ల కిడ్నీని పెట్టకూడదా?' అన్నాను నేను. వేణుగోపాల్ జీవితకాలం క్షీణించడాన్ని నేనెట్లా భరించగలను? నా చెల్లెలు బ్రతుకుకోసం నా భర్త త్వరగా మృత్యుముఖాన్ని చూడటమా?

'పెట్టవచ్చు. కాని కొన్ని ఇబ్బందులూ, సమస్యలూ ఉన్నాయి. మొదట యాక్సిడెంటికు గురైన వ్యక్తి తాలూకు బంధువులనుంచి అంగీకారాన్ని పొందాలి. కైమె ముఖ్యమైంది గనుక అట్లాంటి అంగీకారాన్ని వెంటనే పొందలేక పోవచ్చు. సామాన్యంగా బంధువులు శవాన్ని కోయడానికి ఒప్పుకోరు. మనకు సమీపంలో యాక్సిడెంటుకు గురైన వ్యక్తిని పట్టుకోవడం కష్టమైనపని. ఒకవేళ అట్లాంటివ్యక్తి లభించినా టిష్యూలు సరిపోవాలి,' అన్నాడు డాక్టరు చతురసేన్.

'ఒకే కిడ్నీతో వేణుగోపాల్ ఎంతకాలం బ్రతుకుతాడోనన్న భయం నన్ను గగ్గోలు పెడుతూన్నది' అన్నాను నిర్మోహమాటంగా.

'అది మనం నిశ్చయంగా చెప్పలేం. ఒక కిడ్నీతో పందేళ్లు బ్రతికిన వాళ్లున్నారు. పదేళ్లలో చనిపోయిన వాళ్లున్నారు. అంతా ఆరోగ్య పరిస్థితిమీద ఆధారపడి వుంటుంది.' అన్నాడు డాక్టరు చతురసేన్.

నా బ్రతుకును గురించి నాకు లక్ష్యం లేదు. నేను రెడీయే! ఈ రోజుల్లో బ్రతుకు జూదం లాంటిది, ఏ క్షణంలో ఏం జరుగుతుందో చెప్పలేం. మరో పదినిముషాల్లో హృద్రోగంతో నేను చనిపోవచ్చు. లేదా ఏదైనా యాక్సిడెంటుకు గురై మరణించవచ్చు' అన్నాడు వేణుగోపాల్.

ఆయన వేదాంతం. జీవితంపై అల్ప భావం నాకు నచ్చలేదు

'చేచేతులా జీవితాన్ని కుదించుకుంటావా?' అన్నాను దుఃఖోద్వేగంతో.

'ఏం ఫర్వాలేదు. సుందరి ఆరోగ్యం కోసం ఏం చేయడానికైనా వెనుకాడను ఆపరేషన్ చేయించుకోవాలని ఆమెకు కోర్కె బలంగా ఉంది. అది జరిగి తీరుతుంది కూడా' అన్నాడు వేణుగోపాల్.

ఆయనకేసి నిర్ఘాంతపోయి చూశాను. కాని వేణుగోపాల్ నా చూపుల్ని భరించలేక ముఖాన్ని ప్రక్కకు తిప్పుకున్నాడు.

## ఆత్మహత్యా చేసుకుంటానని వాణిశ్రీకి ఉత్తరం!



ఈ మధ్య నటి వాణిశ్రీ యింటికి వెళ్లాను ఆమె వరండాలో వున్న సోఫాలో కూర్చుని ఏదో ఒక కాగితాన్ని తిరగేస్తూవుంది. నన్ను చూచి కూర్చోండి అని సంజ్ఞ చేసింది. 'ఏమిటండీ తీక్షణంగా చదువుతున్నారే?' అని ప్రశ్నించాను. ఒక తమాషా వుత్తరం వచ్చింది. దాన్ని చదువుతున్నాను అంది. 'ఆ లెటరులోని తమాషా ఏమిటో తెలుసుకోవచ్చా' అని అడిగాను. 'ఓ. ఎస్. ఒక యువకుడు బాగా చదువుకున్నాడట. నా దగ్గర వుద్యోగం కావాలట. నేను వుద్యోగం యివ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటాడట' అని చదివి వినిపించింది. 'అయితే మీరు వుద్యోగం యివ్వడం కాయం అనుకుంటా.' 'ఇలాంటి బెదరింపులకు లొంగిపోతే యెలా చెప్పండీ. సినిమానటి (పేరులో వున్న నటి) వద్ద డబ్బు పుష్కలంగా వుంటుందని, పిచ్చి పిచ్చి వుత్తరాలు వ్రాసి డబ్బు కాజేద్దామనుకుంటున్న వాళ్ల వలలో పడడానికి నేనేం పిచ్చిదాన్నా చెప్పండి?' అంది.

— శ్రీనివాస్

ఆయన కృత నిశ్చయుడై ఉన్నాడు. సుందరి కోసం ప్రాణత్యాగం చేసే ఆవేశంలో ఉన్నాడు. దీనికంతటికీ కారణం నాకు సులభంగా బోధపడింది. అరచేతిలో అరటిపండులాగ రహస్యం బట్టబయలైంది వేణుగోపాల్ ఆమెను గాఢాతిగాఢంగా ప్రేమిస్తున్నాడు. గత కొద్దిమాసాలనుంచి ఆయన ప్రవర్తన ఆ సత్యాన్నే నిరూపిస్తున్నది: సందేహం లేదు. సుందరికూడా ఆయనపట్ల అదే మోతాదులో ప్రేమాభిమానాలను కలిగి వుండి వుంటుంది. ఇద్దరు ప్రేమికులు.

ఆ రోజంతా నేను గంభీరంగా ఉన్నాను. నా మనస్సులో వేదననూ, బాధనూ బయటకు ఏమాత్రం కనబడనీయకుండా ప్రయత్నించాను. కాని నా అంతరాంతరాళాల్లో కుతకుత ఉడికి పోతున్నాను ఇప్పుడు నా కర్తవ్యమేమిటి? ఏం చేయాలి? జీవితం ఇంత కర్కశమైన మలుపు తిరుగుతుందని నేను ఎప్పుడూ ఊహించ లేదు. వేణుగోపాల్ ఇంత ద్రోహంగా, నిర్దయగా, దారుణంగా ప్రవర్తిస్తాడని కలలో కూడా అనుకోలేదు. ఆమె మరో యువతి అయితే నేను చివరంటూ పోరాడేదాన్నే. ఇంత సంఘర్షణ లేంపోను. కాని అవతల వ్యక్తి స్వయాన లబుజ్జివు. అనారోగ్యస్థితిలో ఉంది. ఆమెతో యుద్ధానికి ఎట్లా తలపడేది? పైపెచ్చు—నాకంటె అధికంగా సుందరే ఆయన హృదయాన్ని ఆక్రమించు

# సంగాత్ సంజాయతే!

కున్నదేమో! ఇరువురి ప్రేమాభిమానాలు విశేషియగానట్టివేమో! ఎట్లా? ఈ పరిస్థితుల్లో నేను ఏంచేయాలి? ... నా వివాహం సుఖవంతమైనదనీ, ఆయన ప్రేమానురాగాలతో జీవితాన్ని ఆనందంగా గడుపుతున్నాననీ, ఇఖ మీదట నటించలేను. అసంభవం. నేను చేయదగ్గపని...వాళ్ళ మధ్యనుంచి తప్పుకోవడమే! అందుకు మార్గం ఆత్మహత్యే! ఆత్మహత్యే!... అయితే, బుజ్జిగాడి బతుకూ, భవిష్యత్తు ... ఏం కావాలి? నేను లేకపోతే వాణ్ణి ఎవరు దగ్గరకు తీసి మాతృ వాత్సల్యంతో పెంచి పెద్దవాణ్ణి చేస్తారు? చదువు చెప్పించి, గొప్పవాణ్ణి చేస్తారు?...కాబట్టి ఆత్మహత్యకు తలపడడం అవివేకమే! వాడికోసమైనా నేను విధిగా బతికి తీరాలి. అయితే నా కర్తవ్యమేమిటి? ... విడాకు లివ్వడం. వేణుగోపాల్‌కు విడాకులివ్వడం ద్వారా వాళ్ళిద్దరి మధ్యనుంచి నేను శాశ్వతంగా తప్పుకోవచ్చు అప్పుడు సుందరీ, వేణుగోపాల్ సుఖంగా, ఆనందంగా, సంతోషంగా వుంటారు. అదే నా కర్తవ్యం!...

* * *

ఆరోజు రాత్రి పడుకునేముందు వేణుగోపాల్‌తో అన్నాను.

'గోపాల్, విడాకు లివ్వాలను కుంటున్నాను' చాల సీరియస్‌గా అన్నాను.

మేఘాలేకుండా పిడుగు పడ్డట్టు ఆశ్చర్య చకితుడై నావైపు చూశాడు. 'ఏమిటి మన్నావేద?'

'...మీకు విడాకు లివ్వేందుకు నిర్ణయించు కున్నాను'

వేణుగోపాల్ నోట మాట లేకపోయింది. కొన్ని క్షణాలపాటు స్తబ్దుడైనాడు.

'ఎందుకు? ... నీకీ ఉద్దేశ్య మెట్లా కలిగింది?'

'మీరు సుందరిని అతి గాఢంగా ప్రేమిస్తున్నారు' సుందరి మిమ్మల్ని హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నది, ఇంకా మధ్యన అడ్డు నేను దేనికి?' అన్నాను దృఢ చిత్తంతో.

'నువ్వు పొరబడుతున్నావు కల్యాణి!' బిగ్గరగా అరిచాడు వేణుగోపాల్.

'ఇన్నాళ్ళనుంచీ ఆమెను ప్రాణప్రదంగా అభిమానిస్తూ, ఆమెచుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ, ఆమె వైద్యంకోసం డబ్బు ఖర్చు పెడ్తూ—ఇదంతా సోదర ప్రేమతో చేస్తున్నారని నేను నమ్మేదా?'

ఆయన చివుక్కున పడకమీద నుంచి లేచాడు. కిటికీ దగ్గరకు వెళ్ళాడు బరువుగా నిట్టూర్పు విడిచాడు. అంతా నేను గమనిస్తూనే ఉన్నాను.

'గోపాల్!...నిజాన్ని తెల్సుకొనే హక్కు నా కున్నది. మీ ఇరువురిమధ్యా అసలేమున్నది!? చెప్పు'

'నిజాన్ని తెల్సుకోవాల్సిన హక్కు నీకున్నదని నాకు తెలుసు. కాని...'


'ఏమిటి?'

'మా ఇరువురి మధ్యా వున్నది ప్రేమికులకు సంబంధించిన ప్రేమ గాదు. ఒక రకంగా సోదర ప్రేమే...అట్లాంటి ప్రేమకు అపచారం జరిగిందనే ఇంతకాలమూ కల్మషమైన మనస్సుతో, పాపభీతిలో, నేరస్థుని ఆత్మతో కుమిలి పోతున్నాను'

'మీరు చెప్పేది నాకు సరిగా అర్థం గావడం లేదు.'

'ఇప్పుడు సుందరి మరణావస్థలో వున్నదంటే—అందుకు ముఖ్య కారకుణ్ణి నేనే! నా తప్పిదం వల్ల ఆమెకీ దుస్థితి పట్టింది!'

'మీరనేదేమిటి? మీ తప్పిదమెట్లా అవుతుంది?'



'ఆయన గదిలో మెల్లగా పచార్లు చేయ సాగాడు. బయట రాత్రి గంభీరమైన చీకటి నిశ్శబ్దంలో జరుగుతోంది.

'ఇది నీకు తెలియకుండా వుండాలనే అనుకున్నాను. ఇట్లా జరక్కూడదనే నా కోర్కె. ఆమెను నేను ప్రేమించడం లేదు'

'ఏం జరిగిందో, మొదట్నుంచీ మీరు చెబితే—నన్ను రక్షించినవారవుతారు. ఈ తెర వెనుక భాగవతం ఎన్నాళ్ళ్నో చెప్పండి—జరిగింది జరిగినట్టు.'

'నాకు నీమీద ఎప్పుడూ ప్రేమాభిమానాలే. నీకు ద్రోహం చేద్దామనే తలంపు ఎప్పుడూ లేదు...ఇదంతా నువ్వు హాస్పిటల్లో మెటర్నిటీ వార్డులో చేరినప్పుడు జరిగింది. ఒకరోజు హాస్పిటల్లో నీదగ్గర్నుంచి ఇంటికి వచ్చాను. అప్పటికి రాత్రి తొమ్మిదైంది. మీ అమ్మా, నాన్నా సద్దాగా రెండో ఆట సినిమాకు వెళ్ళారు. ఇంట్లో సుందరి ఒక్కతే వున్నది. అసలు నాలో ఆ భావమే రాలేదు. భోజనంచేసి మామూలుగా పదిగంటలకే పడుకున్నాను నిశ్చింతగా. పదకొండుగంటలకు నా మొహాన్ని ఏవో చల్లని చేతులు స్పృశిస్తూంటే—ఉలిక్కిపడి గభుక్కున లేచాను నా మంచం మీద కూర్చునివుంది సుందరి. అమితంగా ఆశ్చర్యపోయాను. 'ఏమిటి, సుందరీ! ఇట్లా వచ్చావు! ఈ అర్థరాత్రి వేళ ..' అన్నాను. 'నాకేదో భయంగా వుంది బావగారూ! పిచ్చి పిచ్చి కలలు వస్తున్నాయి.' అంటూ నా ప్రక్కమీద వాలింది. నేను కొన్ని క్షణాలపాటు నిశ్చేష్టుడైనాను. సుందరి మెల్లమెల్లగా తన చేతుల్ని నామెడ చుట్టూ వేసి, కౌగలించుకొని నన్ను ముద్దుల్లో ముంచివేసింది. కొన్ని మాసాలుగా నీ సాహచర్యానికి దూరమైన నాలో కోర్కెలు విజృంభించాయి. ఆ కోర్కెల తీవ్రతలో వివక్షగా జ్ఞానాన్ని కోల్పోయాను. కామాసక్తుడనై నిగ్రహాన్ని పూర్తిగా త్యజించాను. ఆరాత్రి మే మిద్దరమూ ఆ బెడ్ పైన పశువుల్లాగా...'

నాలో వరదవెల్లువలా పొంగుకొస్తున్న కోపోద్రేకాలను అణచుకోవడానికి ప్ర


# మీ అభిమాన హార్వే వస్త్రములను ఎన్నుకొనండి!

హార్వే
## ట్విన్ టస్కర్


అత్యధిక నాణ్యతగల వస్త్రములు-పాప్లిన్‌లు, డ్రిల్‌లు, లాంగ్-క్లాత్ మొదలగునవి - సరసమైన ధరకు ఎన్ని ఉతుకుల అనంతరంకూడా 'కొత్తదనం' అనిపించేలా ఉండేవి గట్టివి, చాలాకాలం మన్నేటటు వంటివి. అద్భుతమైన పనితనము కలిగినట్టివి..




హార్వే
## సారాటోగా

'టెరీన్' కాటన్ షర్టింగ్‌లు


ఖచ్చితమైన నేత అందమైన పనితనము, ఆకర్షణీయమైన అనేక రంగులలో మీకు లభ్యమవుతాయి.



హార్వే
## సారాబాండ్

'టెరీన్' కలిసిన సూటింగ్‌లు

పురుషుల అభిరుచికి, ఫాషన్‌కి ఎప్పుడూ తగినట్టివి స్వచ్ఛమైన తెలుపునుంచి ఎన్నొ రకముల లేత, ముదురు రంగులనుంచి ఎన్నిక చేసుకొనవచ్చును.



తయారుచేయువారు మధుర మిల్స్ కంపెనీ లిమిటెడ్, మదురై.

మదురకు చేరిన హార్వేన

వంటితో క్రింది పెదవిని బాగా నొక్కి పట్టాను. నా వేళ్లు ఆయన ప్రక్కన బెడ్‌మీద, అర్ధరాత్రి వేళ, ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ...ఆ దృశ్యానికి నా మనస్సు తట్టుకోలేక పోయింది.

'ఒక్కసారే అట్లా జరిగింది ...' అన్నాడు వేణుగోపాల్ పశ్చాత్తాపావేశుడై.

కొన్ని క్షణాలపాటు నిర్వాక్కురాలినై మంచంమీద కూర్చున్నాను వేణుగోపాల్ చేసిన ద్రోహమూ, అపవిత్రతా నా గుండెలో తుప్పుకత్తుల్లా కెలుకుతున్నాయి.

'దానికీ, సుందరి జబ్బుకూ సంబంధమేమిటి?' అన్నాను.

'ఆ తర్వాతనే ఆమెకు మూత్రపిండాల జబ్బువచ్చింది ముందుగా 'గనేరియా' లక్షణాలు ఆమెలో కనిపించాయి నాతో చెప్పింది. డాక్టరు దగ్గరకు తీసికెళతా నంటే — భయపడి, వద్దన్నది. తర్వాత ఆమెకు జ్వరము, జలుబూ చేశాయి అందులో కిడ్నీ అంటువ్యాధిగా మారింది. డాక్టర్లు కనుక్కోగా పురుషుని 'బ్లాడర్ ఇన్‌ఫెక్షన్' దానికి కారణభూతమని తెలింది'

'నాకు అట్లాంటిది ఎప్పుడూ రాలేదే!'

'అది సుందరి దురదృష్టం. వెంటనే ట్రీట్ చేయించుకోకపోవడం, జ్వరమూ, జలుబూ రావడం, నిర్లక్ష్యం చేయడం, ఈ కారణాలవల్ల ఆమెలో ఆ జబ్బు ముదిరింది. దీనికి నేనే కారణం. ఆ రోజు ఆమెను దగ్గరకు చేరనివ్వకపోతే, ఆత్మనిగ్రహాన్ని ప్రదర్శిస్తే — ఈ అనర్థం వాటిల్లకపోను, ఇప్పుడు సుందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఆమె జీవితాన్ని నేనే నాశనం చేశాను. నా కామప్రవృత్తికి బంగారంలాంటి ఆమె భవిష్యత్తు బలియైంది. ఈ పాపంతో, నేరంతో, నేనెట్లా బతికేది? నా మనస్సుకు శాంతి ఎట్లా దొరుకుతుంది?' అంటూ వేణుగోపాల్ పిచ్చి ఆవేశంతో జుత్తు పీక్కున్నాడు.

ఆయన్ను అర్థం చేసుకున్నాను. ఆయన బాధా, పశ్చాత్తాపమూ, మనస్సూ నాలో సానుభూతిని కలిగించాయి. నాలోని కోపోద్రేకాలు సడలిపోయాయి ఆయనపై ఓ రకమైన దయా, జాలీ కలిగాయి.

'ఇప్పుడు మీ ఇరువురిమధ్యా ఎట్లాంటి సంబంధ బాంధవ్యాలున్నాయి?' అన్నాను.

'నేను చెప్పానుగా! సుందరిని నేనెప్పుడూ దురుద్దేశ్యంతో ప్రేమించ లేదు. ఆమెను సోదర ప్రేమతోనే చూస్తున్నాను. నేరంతో ఆ సోదరప్రేమ యినుమడించింది. ఆమెకు అంతకుముందు నా పైనున్న ప్రేమ భావంలోకూడా మార్పు వొచ్చింది. ఇప్పుడు ఆమెకు నేను సోదరుణ్ణి, స్నేహితుణ్ణి, శ్రేయోభిలాషిని...అంతే!'

నా మనస్సుకు పుట్టిన మబ్బు ఇట్టే తొలగిపోయింది. అనుమానాలూ, ఆందోళనలూ పటాపంచలైనాయి.

'మీరు నన్ను నిజంగా ప్రేమిస్తున్నారా?'

'ఎప్పటికీ...జీవితాంతమూ!' అంటూ వేణుగోపాల్ నన్ను దగ్గరకు తీసుకున్నాడు.

'మనం జీవితాంతమూ అన్యోన్యంగా, ఆనందంగా వుందాం. మనమధ్య ఏరకమైన అపోహలకూ తావుండరాదు. మీ జీవితకాలం ఒక్కరోజుకూడా తగ్గిపోవడానికి వీల్లేదు' అన్నాను ఆయన్ను కౌగలించుకొని.

'అదంతా భగవదేచ్ఛ. అవునా?'

'అంతే ననుకోండి. అవును సుందరికి ఓ కిడ్నీ దానం చేయబూనడంలో మీ ఔన్నత్యం గోచరిస్తోంది...'

'ఔన్నత్యం కాదు. భౌతికమైన వాంఛా తీవ్రతలో చేసిన ఓ పాపానికి అది పరిహారం' ...నన్ను క్షమించు కల్యాణీ!'

'అవును గోపాల్, మిమ్మల్ని తేలిగ్గా క్షమించే ఓర్పు నా హృదయానికి ఏర్పడింది. నేను మిమ్మల్ని క్షమించేకంటే, మీలో పరివర్తన కలగడం గొప్ప విషయం' అన్నాను సంతృప్తిగా.

ఎట్లాగైతేం వేణుగోపాల్ ఇప్పుడు నవ్వుతున్నాడు; నన్ను ప్రేమించగలుగుతున్నాడు; జీవితంపై ఆశల్ని పెంచుకోగలుగుతున్నాడు. నాపట్ల గతంలో ఆయన అపవిత్రంగా వ్యవహరించడాన్ని క్రమేపీ మర్చిపోగలిగాను. గృహిణిదృష్టి భవిష్యత్తుమీదే ఎప్పుడూ లగ్నమై వుండాలిగానీ—గతించిన గతంమీద కాదు భర్తయొక్క అవిశ్వాస పాత్రతను భార్య భరించలేక పోయినప్పటికీ—వైవాహిక జీవితపు చరమలక్ష్యం అది కాదు. భర్త చేసిన తప్పును క్షమించి, మళ్ళా అట్లాంటి తప్పుకు ఆయన పాల్పడకుండా చూసుకోవడమే భార్య ధర్మం. పశ్చాత్తాపాన్ని పొందిన పునస్సమాగమే అప్పుడప్పుడూ కొత్త సమాగంకంటె బలంగా వుంటుంది. ●

## సంగాత్ సంజాయతే!

